# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 15 మార్చి, 2026 | పేజీలు : 06


## సిలిండర్ల కొరత లేదు: కలెక్టర్



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకరి పేరు మీద దిగుమతి అయిన సిలిండర్‌ను ఇతరులు వాడకం చేసే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇండ్లలో వాడకం చేసుకునే సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేవలం ఇండస్ట్రియల్, హోటల్లో వాడుకునే కమర్షియల్ సిలిండర్లకు కొంత కొరత ఉందని తెలిపారు. వినియోగదారులు గతంలో 15 రోజులకోకసారి గ్యాస్ బుక్ చేసుకునేవారని, ప్రస్తుత పరిస్థితుల్లో 45 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

# పకడ్బందీగా పదవ తరగతి వార్షిక పరీక్షలు

**ప్రజాపక్షం/ నర్సంపేట:** జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని జెడ్పిహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకొని, పరీక్షా కేంద్రంలో కల్పించిన కనీస మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు నియమించిన సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను లోపలికి అనుమతించవద్దని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది, వైద్య శిబిర సిబ్బందితో సహా ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రజాకార్లపై రణభేరి

# మోగించిన అనభేరి



సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు
చాడ వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/అక్కన్నపేట:** భూమి,భుక్తి,పేద ప్రజల బానిస విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనపై రణభేరి మోగించిన విప్లవ యోధుడు..పోలంపల్లి పులిబిడ్డ అనభేరి ప్రభాకర్‌రావు అని సీపీఐ నేత,మాజీ శాసనసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.నిజాం పోలీసులైన రజాకార్లతో జరిగిన హోరాహోరీ పోరులో అసువులు బాసిన అనభేరి ప్రభాకర్‌రావు,సింగిరెడ్డి భూపతి రెడ్డి వర్థంతి సభ సీపీఐ శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంతో పాటు మహ్మదాపూర్ గుట్టల్లో ఘనంగా జరిగింది. తెలంగాణ సాయుధ పోరాట యోధుల 78వ వర్థంతి సందర్భంగా అమరుల స్థూపాల వద్ద చాడ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన చాడ మాట్లాడుతూ హిందూ సామ్రాజ్యం పేరిట కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రజాస్వామ్య విలువల్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు.సకల జనుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన తెలంగాణలో పేదల బతుకుల్లో మార్పు కనబడటం లేదన్నారు. నాటి నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం చేసి అసువులు బాసిన అమరుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. ఈ వర్ధంతి సభలో అనభేరి కుటుంబ సభ్యులు తుల వాసంతి, మధుసుధన్ రావు,శ్రీదేవిసుధాకర్ రావు, సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జాగీరు సత్యనారాయణ,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, అందె స్వామి, గడిపే మల్లేష్, అందె అశోక్, అయిలేని సంజీవరెడ్డి, జనగామ రాజ్ కుమార్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎల్‌పిజి సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్

# అక్రమాలపై నిఘా

### గ్యాస్ కొరత లేదు: లెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఎల్‌పీజీ సిలిండర్లు దాచివేత, బ్లాక్ మార్కెటింగ్, గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య వినియోగించడం వంటి అక్రమాలపై కఠిన నిఘా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా పరిస్థితిపై జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా అందుబాటును నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలు, జిల్లా అధికారులు సమన్వయం చేస్తూ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా గ్యాస్ సరఫరా కొనసాగించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ వినియోగ వినియోగదారులతో పాటు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు గ్యాస్ సిలిండర్లు ప్రాధాన్యతతో సరఫరా చేయబడుతున్నట్లు తెలిపారు. గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ గ్యాస్ గోదాములు, నిల్వ కేంద్రాలను సమీక్షిస్తూ సరిపడా బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ సరఫరా నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. గ్యాస్ గోదాములు, పంపిణీ కేంద్రాలను నిరంతరం తనిఖీ చేసేందుకు డీటీ, ఆర్ఐ, ఎస్ఐలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అక్రమాలను గుర్తించి చట్టపరమైన చర్యలు కోవాలని తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం సివిల్ సప్లైస్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో 6 కేసులు నమోదు చేసి, 13 గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం, 1955 సెక్షన్ 6ఏ మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై ప్రజలకు సరైన సమాచారం జిల్లా యంత్రాంగం ద్వారా పంపే సమాచారం మాత్రమే ప్రజలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికను రాష్ట్ర స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీకి పంపుతున్నామని తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఎస్పి పోలీస్, రెవెన్యూ, పౌర సరఫరాలు, రవాణా, వైద్య, విద్యా, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిలీనియం క్లబ్ అధ్యక్షుడిగా మల్లేశం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం అధ్యక్షునిగా బాల్దె మల్లేశం, కార్యదర్శిగా దోర్నాల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం 202627 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. క్లబ్ డైరెక్టర్ల సమావేశానికి గాదె నరసింహులు అధ్యక్షత వహించగా పీఆర్సీ ఏనుగు నర్సిరెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా వచ్చే సంవత్సరానికి గాను కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బాల్దె మల్లేశం, కార్యదర్శిగా దోర్నాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అశోక్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్‌గా మేడ పూర్ణ చందర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు బిక్షపతి, ప్రసాద్, సుమన్, శ్రీనివాస్, జోన్ చైర్మన్ వెంకటేశ్వర్లు, నరేందర్, నర్సింహారెడ్డి, మధుసూధన్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** రామవరం గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు గ్రామ ప్రజలందరు సహకరించాలని గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త సేకరణ వాహనంలోనే వేయాలని ప్రజలకు సూచించారు. గ్రామ పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సాంబయ్య, మండల హెల్త్ ఆఫీసర్లు మానస, జ్యోతి, అంగన్వాడి సిబ్బంది, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో వన మహోత్సవం

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని గ్రామపంచాయతీ సీతారాంపురం గ్రామ పంచాయతీలో.ప్రజా పాలప్రగతి ప్రణాళికా 99,రోజుల కార్యక్రమం లో భాగంగా వన మహోత్సవ నర్సరీనీ కార్యక్రమాన్ని సర్పంచ్ కట్టూరి రాధిక శ్రీనివాస్, సీతారాంపురం సర్పంచ్ తోట రాకేష్, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నర్సరీ పనులను పకడ్బందీగా చేపట్టాలని రోజుకు రెండు పూటలు నీళ్లు పట్టాలని, గ్రామ ప్రజలకు నాణ్యమైన మొక్కలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వార్డు మెంబర్ అనిల్, శ్రీదేవి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతను పరామర్శ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గోవిందరావుపేట గ్రామ పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్ కు అపెండెక్స్ ఆపరేషన్ జరగగా విషయం తెలుసుకున్న గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహనాయక్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ వెంటనే హాస్పటల్ కి వెళ్లి రమేష్ ను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడి బిఆర్ఎస్ పార్టీ రమేష్ కుటుంబానికి ఎల్ల వేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు పరామర్శించిన వారిలో గోవిందరావుపేట మాజీ సర్పంచ్ దేవ పోరిక కిరణ్ విద్యాసంస్థ గోవిందరావుపేట సీనియర్ లీడర్ కంపాటి కృష్ణ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నామ్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లపల్లికి మూడు మండలాలు

**ప్రజాపక్షం/నడికుడ :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండల పరిధిలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో మూడు మండలాల పరిపాలన జరుగుతుంది.హనుమకొండ జిల్లా ఒకటే కానీ మండలాలు మూడుగా కనిపిస్తున్నాయి.వెంకటేశ్వర్లపల్లి గ్రామ ప్రజలు..ఎంపీడీవో ఆఫీస్ కు కమలాపూర్‌వెళ్లాల్సిందే.!,పోలీస్ స్టేషన్ పరంగా పరకాలకు వెళ్లాల్సిందే.!,రెవెన్యూ,ఈజీఎస్ పరంగా నడికూడకు వెళ్లాల్సిందే.! అని వెంకటేశ్వర్లపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకే మండలంలో ఉంటే అన్ని ప్రభుత్వ కార్యకలాపాలు చేసుకోవచ్చు కానీ ఈ గ్రామానికి మాత్రం అందుకు భిన్నంగా ఉందని చెప్పవచ్చు. గ్రామ ప్రజలు మండలానికి వెళ్లి పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి సమస్యను విన్నవించుకుని పరిష్కారం చూసుకుంటారు అది సహజం కానీ ఈ వెంకటేశ్వర్లపల్లి గ్రామ ప్రజలు మాత్రం ఇటు నడికూడమండలానికి అటూ కమలాపూర్‌మండలానికి వెళ్లాల్సిన భిన్న పరిస్థితి ఏర్పడింది.ప్రభుత్వం మా వెంకటేశ్వర్లపల్లి గ్రామ




ప్రజల బాధలను అర్థం చేసుకొని మాకు ప్రభుత్వ కార్యకలాపాలకు కమలాపూర్ మండలంలో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**రెండు మండలాలకు వెళ్లలేక నలిగిపోతున్నాం..**

మా గ్రామ ప్రజలు రెండు మండలాల ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది.మా గ్రామ ప్రజల బాధలు వర్ణనాతీతంగా ఉంది. జిల్లా ఒకటే కానీ రెండు మండలాలకు వెళ్లాల్సి వస్తోంది.ఎంపీడీవో కార్యాలయం కమలాపూర్ కు,పోలీస్ స్టేషన్ పరకాలకు,రెవిన్యూ,ఈజీఎస్ నడికూడ మండలానికి వెళ్లాల్సి వస్తోంది.

# కెయు మాజీ విసి ప్రొఫెసర్ లింగమూర్తి మృతి

**ప్రజాపక్షం/ కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయం ఎకనమిక్స్ విభాగానికి చెందిన విశ్రాంత ఆచార్యులు, మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎన్. లింగమూర్తి (75) శనివారం (14 మార్చి 2026) మధ్యాహ్నం 12.30 గంటలకు హనుమకొండలోని భీమారం వద్ద ఉన్న తన స్వగృహంలో కన్నుమూశారు. గత కొద్ది నెలలుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆచార్య లింగమూర్తి నవంబర్ 2007 నుండి నవంబర్ 2010 వరకు కాకతీయ విశ్వవిద్యాలయ 10వ వైస్ చాన్సలర్‌గా సేవలందించారు. తన విద్యా సేవల్లో భాగంగా విశ్వవిద్యాలయంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్‌గా, యూజీసీ యూనిట్ సమన్వయాధికారిగా, దూర విద్యా కేంద్ర సంచాలకుడిగా, ఎకనమిక్స్ విభాగాధిపతిగా, సోషల్ సైన్సెస్ విభాగాల డీన్‌గా, పరీక్షల నియంత్రణ అధికారిగా, అలాగే ఖమ్మం పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా వివిధ హోదాల్లో పనిచేశారు. 2011 సంవత్సరంలో ఆయన



ఉద్యోగ విరమణ చేశారు.ఆయన మృతి పట్ల కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఆచార్య ఏ. సదానందం, ఆచార్య సురేష్ లాల్, ఆచార్య రవీందర్, ఆచార్య సమ్మయ్య, ఆచార్య వెంకటనారాయణ, ఆచార్య నరసింహ చారి, ఆచార్య పి. శ్రీనివాస రావు, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఏ. శంకరయ్య, ఆచార్య ఏం. సారంగపాణి తో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆచార్య లింగమూర్తికి భార్యతో పాటు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన అంత్యక్రియలు మార్చి 15 (ఆదివారం) ఉదయం 11.00 గంటలకు హనుమకొండలోని పోచమ్మకుంట వద్ద నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# గానుగుపహాడ్ వంతెన పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/జనగామ :** జనగామ నుండి హుస్నాబాద్ వెళ్లె మార్గంలో గానుగుపహాడ్ వద్ద వంతెన నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. దీనితో అటుగా వెల్లె వారంతా హర్షం వ్యక్తం చేశారు. బ్రిడ్జీ సాధన సమితి బాణాసంచా కాల్చి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి అధ్యక్షులు యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ బ్రిడ్జీ నిర్మాణం కోసం రోజులుగా పోరాటం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభం అయ్యాయని, అదే విధంగా చిటకోడూరు వంతెన పనులు కూడా ప్రారంభించాలని కోరారు. ఉద్యమాలకు సహకరించిన ప్రజలకు ఉద్యమకారులకు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు , ఎంఎల్‌వి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపి చామల కిరణ్‌కు



మార్‌రెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, బనున శివరాజ్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరులు సిద్దులు, బాల్నె ఉమాపతిగౌడ్, మారబోయిన రాజు, కొర్ర శంకర్‌నాయక్, సుదాకర్‌రెడ్డి, జీఎంపిఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు కన్నెబోయిన బాలరాజు యాదవ్, దడిగే సందీప్, గందమల్ల సధానందరం, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని మార్చడం కూలీల పొట్టలు కొట్టడమే

**ప్రజాపక్షం/గణపురం:** కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి కూలీల పొట్టలు కొట్టేందుకే నని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతను సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ. ఇటీవల కాలంలో మోదీ సర్కారు పార్లమెంటులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో బీబీ రాంజీ చట్టాన్ని తీసుకురావడం ఉపాధి కూలీలకు వ్యతిరేకమైన చట్టమన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విబి రాంజీ చట్టాన్ని రద్దుచేసి యధావిధిగా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో




కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులు ఇచ్చి రాష్ట్రాలను 20 శాతం నిధులు భరించమని చెప్పేదని. ఇప్పుడు వచ్చిన విబి రాంజీ చట్టంలో 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చి 40 శాతం నిధులు రాష్ట్రాలను భరించమంటుందన్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడం తప్ప ఇంకొకటి కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటయు రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రాజేందర్, నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నాగపురి కిరణ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలను, ప్రజలను ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడు ముందుంటానని కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ నిరూపించారు. బచ్చన్నపేట మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ జంగిటి లక్ష్మయ్య ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకున్న కిరణ్‌కుమార్ గౌడ్ తక్షణమే స్పందించి ప్రభుత్వం నుండి రూ.2.5లక్షల ఎల్‌వోసీ అందించి కుటుంబానికి భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ స్వప్న శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ రవీందర్ రెడ్డి, బాలకిషన్‌గౌడ్, నాయకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు నమ్మొద్దు... అందుబాటులో గ్యాస్ సిలిండర్లు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** గ్యాస్ సిలిండర్ల కొరత ఉంటుందన్న అసత్య ప్రచారాలు వస్తున్నాయని అలాంటి అసత్య ప్రచారం అపోహలు నమ్మవద్దని తహశీల్దార్ సయ్యద్ సర్వర్ పాషా, గ్యాస్ వినియోగదారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు, గ్యాస్ సిలిండర్లు ఏజెన్సీల ద్వారా అదుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు ఎప్పటిలాగే ఆన్లైన్లో బుక్కింగ్ చేసుకోవాలని కోరారు.

# మండల స్థాయి శిక్షణ సమావేశం

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా ఎంపిడిఓ బి.బద్రు నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా పంచాయతీ అధికారి మండల ప్రత్యేక అధికారి కొండ వెంకయ్య అధ్వర్యంలో మండల స్థాయి శిక్షణ సమావేశము నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ శాఖల వారీగా వారు చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకలు ప్రజల్లోకి ఎలా చేరుతాయో వాటిని ప్రజలకు అందజేసే విధంగా గ్రామ ప్రత్యేక అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు ఏతఓకట శిక్షణలు ఇస్తూ పలు సూచనలు సలహాలు బోధించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ తోట రవీందర్, విద్యుత్ ఏఈ కృష్ణారావు, ఆర్‌డబ్యూలు ఎస్‌ఏఈ యాకన్నా, పిఆర్ ఏఈ నీహిత్, పాల్గొన్నారు.

# ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలోని ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళక 99 రోజుల కార్యచరణ అమలు కొరకై సమస్త మండల స్థాయి సంబంధిత అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రణాళికలు మూడు ప్రతులతో హాజరైనారు శనివారం ఉదయం 10.30 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయము గోవిందరావుపేట నందు ఇన్చార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం మమత గారిచే సమీక్ష సమావేశం నిర్వహించనైనది ముందుగా సర్పంచ్‌లకు ప్రణాళిక ప్రతులను అందజేయనైనది అనంతరం ప్రణాళికలు ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమము సంబంధిత 24 శాఖల అధికారులతో ప్రణాళికలు రూపొందించబడినవి వాటిని విజయవంతము చేయుటకు గాను సర్పంచ్‌లతో సమన్వయము చేసుకోవాలని తెలిపినారు. ఈ సమావేశంలో సర్పంచుల స్థానిక తహసిల్దార్ , పసర ఎస్ఐ , మండల విద్యా శాఖ అధికారి మండల వ్యవసాయ అధికారి మెడికల్ ఆఫీసర్లు సంబంధిత డిఆర్‌డిఏ డిపిఎం స్పెషల్ ఆఫీసర్ ఏపీవో ఈజీఎస్ ఏపిఎం సర్వే ఫారెస్ట్ అధికారి సూపర్వైజర్లు అన్ని శాఖలు ఎలక్ట్రిసిటీ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పెద్దమడూర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొనుగంటి యాదయ్య విజయ దంపతుల కుమారుడు కిరణ్‌కుమార్ శ్రీలత వివాహం పాలకుర్తి మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి కళ్యాణమండపంలో జరుగగా ఆ వివాహ వేడుకకు సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు భాస్కరాచారి, యాదగిరి, యాకస్వామి, చారి, శేఖర్ ,మహేష్, విజయ్, అనిల్, పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు రూ.2 వేల కోట్ల కేటాయించాలి

**ప్రజాపక్షం/ వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం చేనేతను జౌళి శాఖ నుండి విడదీయాలని, ఈనెల 20వ తేదీన శాసనసభలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ లో ప్రత్యేకంగా చేనేత రంగానికి రూ.2 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర బడ్జెట్‌లో చేనేతకు, టెక్స్‌టైల్ శాఖకు కలిపి రూ. 200 కోట్లు కేటాయిస్తే అందులో చేనేతకు కేటాయించింది ఏమీ లేదన్నారు. ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. చేనేత అభయ హస్తం కింద ప్రకటించిన పథకాలు అమలులో నిర్లక్ష్యం చేయడం నేతన్నలను వంచించడమేనన్నారు. చేనేతకు చేయూత (త్రిఫ్ట్ పండు పథకం), చేనేత భరోసా, చేనేత కార్మికులకు భీమా, ప్రభుత్వ శాఖలకు అవసరమయ్యే వస్త్రాలను టెస్కో ద్వారా ఖరీదు చేయడం, సహకార సంఘాలకు ఎన్నికలు జరపటం, ఇన్సూరెన్స్ పథకం మొదలైనవన్నీ ఆచరణలో అమలుకు నోచుకోకపోవడం వలన చేనేత పరిశ్రమ సంక్షోభానికి గురై కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నేతన్నలకు ఇచ్చిన హామీలు రెండు సంవత్సరాలు గడచిన అమలు జరపక పోవడం బాధ్యతారాహిత్యం, చేనేత కార్మికులను వంచించడమేనన్నారు. చేనేతలకు ఇచ్చిన హామీలను అమలు జరపాలంటే చేనేతను జౌళి (టెక్స్టైల్) శాఖ నుండి విడదీసి, చేనేతకు ప్రత్యేకంగా రెండు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి చేనేతల అభివృద్ధికి ,సంక్షేమానికి, చేతి నిండా ఉపాధి కలిగించడానికి చర్యలు చేపట్టాలన్నారు . ప్రభుత్వ శాఖలకు, గురుకుల పాఠశాలలకు కావలసిన వస్త్రాలను, కార్పెట్స్, దుప్పట్లు, వగైరా టెండర్ ద్వారా కాకుండా గతంలో లాగా టెస్కో ద్వారా తీసుకుని చేనేత కార్మికుల ఉపాధిని కాపాడాలన్నారు. చేనేత సహకార సంఘాలకు 13 ఏళ్లుగా ఎన్నికలు జరపనందున వెంటనే నిర్వహించి సహకార వ్యవస్థను పటిష్ట పరచాలని, టెస్కోకు పాలక మండలి నియమించాలన్నారు. చేనేత కార్మిక పెన్షన్ తక్షణమే ఐదు వేలకు పెంచి అర్హులైన వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే చేనేత కార్మిక సంఘాలన్నీ ఐక్యమై ఉద్యమాలు చేపడతాయని ఆయన హెచ్చరించారు.

## రంజాన్ కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని..

**ప్రజాపక్షం/కాజీపేట :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న “రంజాన్ తోఫా” కిట్స్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాజీపేట 63 వ డివిజన్ పరిధిలోని జామ మస్జిద్, హనుమకొండ 53వ డివిజన్ పరిధిలోని నయీం నగర్ మస్జీద్ ఏ నూర్ మస్జిద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా కిట్స్ అందజేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1700 మంది లబ్ధిదారులకు ఈ కిట్స్ అందనున్నట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అన్నారు.రంజన్ మాసంలో నియోజకవర్గంలో 7 ప్రధాన మస్జిద్ లకు 1 లక్ష చొప్పున 7 లక్షలను మంజూరు చేశామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, పార్టీ నాయకులు మరియు అధికారులు,ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల పాలకులు చిన్నచూపు




**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** పాలకులు దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల మనోహర్, రొంటాల దేవా అన్నారు.దళిత హక్కుల పోరాట సమితి జిల్లా మహాసభలను పురస్కరించుకొని శుక్రవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించవలసిన ప్రభుత్వాలు ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు కల్పించుటకు తగిన చర్యలు తీసుకోవడంలేదని, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్ధంగా కేటాయించవలసిన 20 శాతం నిధులను ఏనాడు కేటాయించలేదని, కేటాయించిన కొద్దిపాటి నిధులను కూడా దళితుల అభివృద్ధికి ఉపయోగించకుండా ఇతర పథకాలకు దారి మళ్లించుతున్నారని, స్వాతంత్రం వచ్చి దాదాపు 76 సంవత్సరాలైనా స్వాతంత్ర్య పాలనలో దళితులకు ఒరిగిందేమీ లేదన్నారు. నేటికీ దళితుల పై జరుగుతున్నటువంటి దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్ట లేక పోతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై స్టేషన్ బేయిలు ఇవ్వకుండా ఈ కేసులను చట్ట పరంగా కఠినంగా శిక్షలు విధిస్తే గాని, దళితులపై జరుగుతున్న దాడులు పునరావృతం కాకుండా పోతాయని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ధర్మసాగర్ డీహెచ్ పీఎస్ మండల కార్యదర్శి రాజారపు రత్నం, సిపిఐ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్, గ్రామ కార్యదర్శి చిలుక బాబు, రాజయ్య,సారయ్య, వల్లపు వెంకన్న,రాసమల్ల కుమార్, బొడిగె కమలాకర్ పాల్గొన్నారు

## 20న డీహెచ్ పీఎస్ హనుమకొండ జిల్లా మహాసభ



**ప్రజాపక్షం/కాజీపేట :** దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా రెండవ మహాసభ మార్చి 20న బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరుగుతుందని డీహెచ్ పీఎస్ నాయకులు తెలిపారు. దళిత హక్కుల పోరాట సమితిజిల్లా మహాసభలను పురస్కరించుకొని కాజీపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల మనోహర్, రొంటాల దేవా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు కాగా స్వాతంత్ర్య పరిపాలనలో దళితులకు ఒరిగిందేమీ లేదన్నారు. నేటికీ దళితుల పై జరుగుతున్నటువంటి దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్ట లేక పోతున్నారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై స్టేషన్ బేలు ఇవ్వకుండా ఈ కేసులను చట్ట పరంగా కఠినంగా శిక్షలు విధిస్తే గాని, దళితులపై జరుగుతున్న దాడులు పునరావృతం కాకుండా పోతాయని వారు డిమాండ్ చేశారు. అలాగే బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వ పనితీరు ఆమోదయోగ్యంగా లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా అప్పటికి మేనిఫెస్టోలో పెట్టినటువంటి అంబేద్కర్ హస్తం కింద దళితులకు 12 లక్షల రూపాయలు నేటికీ ఇవ్వలేదని అన్నారు. ఈ సమావేశంలో కాజీపేట సిపిఐ మండల కార్యదర్శి మాలోతు శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, కాజీపేట డీహెచ్ పీఎస్ మండల అధ్యక్షులు రాసమల్ల కుమార్, గుండె పరమేష్, తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన కుడా చైర్మన్ ఇనగాల



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం పలువురి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ధర్మారం గ్రామానికి చెందిన ఈసంపల్లి బుచ్చయ్య కుమారుని వివాహం శనివారం ఉన్న నేపథ్యంలో, నేడు వారి నివాసానికి వెళ్లి, వరుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన చింతల సమ్మయ్య కుమార్తె వివాహానికి భీమారం లోని శుభమస్తు గార్డెన్స్ లో హాజరై వధూవరులను దీవించారు. సంగెం మండలం గవిచెర్ల గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య కుమార్తె వివాహం రేపు ఉన్న నేపథ్యంలో శుక్రవారం వారి నివాసానికి వెళ్లి సదయ్య కుటుంబసభ్యులను వధువుకు కలిసి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. గీసుగొండ మండలం శాయంపేట గ్రామానికి చెందిన దూలం పవన్ గౌడ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై, నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై అమెరికా యుద్ధం ఆపాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాదంతో ఇరాన్ పై చేస్తున్న దౌర్జన్యకర యుద్ధాన్ని ఆపాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ డిమాండ్ చేసారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శాంతియుత నిరసనలో ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. నరేంద్ర మోడీ విదేశాంగ విధానంలో మార్పులు చేయాలని, దేశంలోని అదానీ, అంబానీ లాంటీ కొద్ది మంది మేలు కోసం అమెరికాకు మద్దతు పలికి యుద్ధాలకు పరోక్షంగా మద్దతు పలకడం సరికాదని, బిజెపి ప్రభుత్వ అలీన దేశాల విధానాల వల్ల దేశ ప్రజలకు కలుగుతున్న నష్టాలను దేశంలోనే 140 కోట్ల ప్రజలు గమనిస్తున్నారని, మోడీ విధానాలను మార్చుకోకుంటే రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విముక్త చిరుతల కచ్చి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ ఇరాన్ మీద అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు గత పదిహేను రోజులుగా అన్యాయంగా యుద్ధం చేస్తున్నాయని ఇరాన్ దేశ అధ్యక్షుడు ఖమేనీని హత్యచేసిన ఈ రెండు దేశాలు తమ దౌర్జన్యాన్ని నిసిగ్గుగా సమర్ధించుకుంటున్నాయని, ఈ యుద్ధం వల్ల మన దేశంతో సహా ప్రపంచంలోని చాలా దేశాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. పజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు లు సోమ రామమూర్తి, సాయిని నరేందర్, ఎదునూరి రాజమౌళి, తాడిశెట్టి క్రాంతి కుమార్, మంద వీరస్వామి, కన్నం సునీల్, నలిగంటి చంద్రమౌళి, జన్ను పద్మ, ప్రభంజన్, గొల్లపల్లి వీరస్వామి, ఐతం నగేష్, అంబాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 68 లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/కొండాపూర్:** సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ మండలంలో గ్రామీణ అభివృద్ధికి మరో అడుగు పడింది. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామి పథకం నిధుల ద్వారా రూ. 68 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతసాగర్, సైదాపూర్, మారేపల్లి, కొండాపూర్, గ్రామాలకు రూ. 8 లక్షల చొప్పున శివన్న గూడెం ,హరిదాస్‌పూర్, తమ్మలిబాయి తాండా, మునిదేవునిపల్లి గ్రామాలకు రూ. 6 లక్షల చొప్పున నిధులు కేటాయించి సీసీ రోడ్ల పనులు ప్రారంభించారు.

**శంకుస్థాపన జరిగిన గ్రామాలు ... నిధుల వివరాలు**

అనంతసాగర్ రూ. 8లక్షలు, సైదాపూర్ రూ 8 లక్షలు, మారేపల్లి రూ. 8 లక్షలు, కొండాపూర్ రూ 8లక్షలు, శివన్న గూడెం రూ. 6లక్షలు, హరిదాస్ పూర్ రూ. 6 లక్షలు ,తమ్మలి బాయి తాండా రూ. 6లక్షలు ,మునిదేవుని పల్లి రూ. 6 లక్షలు, అదేవిధంగా కొండాపూర్ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు మహిళాల సమైక్య భవనాలకు కూడా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గ్రామస్థులు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు కోరుకునేది అభివృద్ధి మాత్రమేనని ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలైన పారిశుద్యం, త్రాగునీరు. వీదిదీపాలు, రహదారులు వంటి అంశాలపై ఏలాంటి వివక్ష లేకుండా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు, విఠల్, ప్రదాన కార్యదర్శి గోవర్దన్ రెడ్డి, మాజీ టీసీ మల్లాగౌడ్, మాణిక్ ప్రభు పాండురంగం ,శ్రీదర్ రెడ్డి, అనంతసాగర్, గ్రామ సర్పంచ్ నర్సింలు, మాజీ సర్పంచ్ ఇంద్రారెడ్డి, సైదాపూర్, సర్పంచ్ రాధికా రామగౌడ్, మారేపల్లి, సర్పంచ్ సంగీత, అనిల్, శివన్న గూడెం సర్పంచ్ వినోద్ కుమార్, పార్టీ నాయకులు ,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/వేలేరు :** స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి సహాయసహకారాలతోనే ఉపాధిహామీ నిధుల ద్వారా పీచర గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ మరిజె అనితనర్సింగారావు అన్నారు,శనివారం వేలేరు మండలంలోని పీచర గ్రామంలో పోలు కుమార్ ఇంటి వద్ద నుండి ముప్పారపు సుధాకర్ ఇంటి వరకు,అలాగే ఎలబాక కనుకరాజు ఇంటి వద్దనుండి వేముల యాదగిరి ఇంటి వరకు రూ,10లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంబించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ మరిజె అనితనర్సింగారావు,ఉపసర్పంచ్ గుడికందుల ప్రశాంత్,పిఆర్ ఎఇ రూపావతి,గ్రామపంచాయితీ కార్యదర్శి రాజిరెడ్డి,వార్డు సభ్యులు ఎడ్ల అశ్విని,ఒద్దుల శ్రీకాంత్,ఎండి హరీఫ్,ఏలూరి కళ్యాణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం

**ప్రజాపక్షం/వేలేరు :** 10వ తరరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో వేలేరు మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మండలకేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 1) జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 134 విద్యార్థులు హాజరుకాగా . 2) సేయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలకు 150 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని మొత్తం పరీక్ష రాసే విద్యార్థుల సంఖ్య 284 మంది కాగా మొదటి రోజు 284 మంది విద్యార్థుల హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని మండలవిద్యాశాఖ అధికారి చంద్రమౌళి కి, ఎస్సై ఎ సురేష్ కు పలు సూచనలు చేశారు.

## ఎల్‌పిజి గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** పచ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల్లో వంటగ్యాస్ కొరత ఉన్నట్టు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని, రాష్ట్రంలో సైతం ఎల్పిజి గ్యాస్ కి ఎలాంటి కొరత లేదని వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత లేదని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను వెంకటాపూర్ మండల ప్రజలు నమ్మొద్దని సూచించారు. గ్యాస్ సరఫరా, నిలువలు, పంపిణీ వ్యవస్థపై సమన్వయంతో పనిచేస్తూ సకాలంలో వినియోదారులకు వంటగ్యాస్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అక్రమ నిలువలు, బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## అమ్మవారిని దర్శించుకున్న సినీ గేయ రచయిత

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ధర్మకర్త తొనుపునూరి వీరన్న, భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాన్ని బహుకరించారు. కాసర్ల శ్యామ్ ఇటీవల ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో తన పాటలతో ప్రేక్షకుల మన్ననలు పొందడం జరిగింది. ఇటీవల జాతీయ సినీ గేయ రచయితగా అవార్డు కూడా తీసుకున్నాడు. వరంగల్ వారి తన చిన్నతనం నుండి అమ్మ దగ్గరనే ఎక్కువ సమయం గడిపేవాడినని మా మిత్రుడు గందె నవీన్, మరల ఎన్నో పనులు ఉన్నప్పటికి అమ్మవారిని దర్శించుకునే వారమని తెలిపారు. తర్వాత వరంగల్ నగరంలోని శ్రీ బాలానగర్ వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రత్నాకర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఆలయ పూజారులు శ్రీధరాచార్యులు, ఆలయ అధికారులు సాంబయ్య, గందె గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం



**ప్రజాపక్షం/నర్సంపేట :** పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. శనివారం పట్టణంలోని 20వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీరామోజు రోజా రాణిలు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో 20వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను, పారిశుధ్యం, వీధి దీపాలు, మెరుగైన రోడ్లు, డ్రైనేజీ పనులను పరిశీలించారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి పట్టణ రూపు రేఖలను మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఎలుకంటి విజయ్,17వ కౌన్సిలర్ అయూబ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి కృష్ణ, శివ, తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**ప్రజాపక్షం/రాయపర్తి:** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అని ఎస్ఐ ముత్యం రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలోని అలంగీర్ మసీద్‌లో చిన్న గుడిబోయిన కుమార్ నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసం అన్నారు. ముస్లింలు నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రంజాన్ పండగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా పండగలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదర్ సాహెబ్ అజ్మత్, అనిల్, గణేష్, వరుణ్, పరకాల నాగరాజు, మహమూద్, ఆఫ్రోజ్, నయూమ్, ఇక్బాల్, పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు




**ప్రజాపక్షం/వరంగల్ :** పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా శనివారం వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆర్డీఓ సుమా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అలాగే శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జెడ్పి సీఈఓ రామ్‌రెడ్డి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఇతర అవసరమైన సదుపాయాలు తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మంత్రివర్గ విస్తరణలో దొంతి మాధవరెడ్డికి చోటు దక్కేనా..?



**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మూడవ విడత మంత్రి వర్గ విస్తరణ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరో మంత్రి పదవి దక్కే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఈ క్రమంలో నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మాధవరెడ్డి ఎంతో కృషి చేశారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గంలో పార్టీలో బలపరచడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అంటున్నారు. గతంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా మాధవరెడ్డి సేవలను ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఇటీవలి కొన్ని కార్యక్రమాల్లో కూడా సిఎం రేవంత్‌రెడ్డి తనకు దొంతి మాధవరెడ్డి ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. దీనితో మంత్రివర్గ విస్తరణలో ఆయనకు అవకాశం దక్కే అవకాశాలు పెరిగాయని కాంగ్రెస్ నాయకులు, దొంతి అభిమానులు భావిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చురుకైన కాంగ్రెస్ నాయకుడిగా, ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న నేతగా మాధవరెడ్డి పేరు వినిపిస్తుండడంతో మూడవ విడత లభిస్తుందనే ఆశాభావం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. నర్సంపేట నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆయన అనుచరులు ఈ అంశంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మంత్రివర్గ విస్తరణపై అధికారిక ప్రకటన వెలువడితేనే స్పష్టత రానున్నప్పటికి, ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో మాత్రం ఈసారి వరంగల్ జిల్లాకు మంత్రి పదవి దొంతి మాధవరెడ్డికేనా? అన్న చర్చ జోరుగా సాగుతోంది.

## యువత అన్ని రంగాలలో ముందుండాలి



**ప్రజాపక్షం/రాయపరి:**యువత చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని ఎస్ఆర్ఎస్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నా యకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆరేగూడెం గ్రామంలో యువకులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, ఐత రాంచందర్, తోట నర్సింగం, పెరటి యాదవ రెడ్డి, స్థానిక సర్పంచ్ బల్లకారి యాకయ్య, మాజీ సర్పంచ్ పెండ్లి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ కంటరి బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల నర్సింహా, వార్డు సభ్యులు యార కుమారస్వామి, వాడికిలా లక్ష్మయ్య, ఎంగిలి అనిల్, మస్కు మోహన్ రెడ్డి, తుమ్మలపల్లి రాజు, వాడికేలా మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యశ్రీ రావటం వరప్రదాయం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యశ్రీ రావటం వరప్రదాయమని న్యూరోఫిజిషియన్ డాక్టర్ అమృత్‌రెడ్డి, న్యూరో సర్జన్ డాక్టర చరణ్, యూరాలజీ డాక్టర రఫాయి అజ్మల్ లు అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో న్యూరాలజీ, యూరాలజీ విభాగాలకు ఆరోగ్యశ్రీ సేవలను న్యూరాలజీ విభాగం డాక్టర్ అమృత్ రెడ్డి, డాక్టర్ శ్రీ చరణ్ యూరాలజీ విభాగం డాక్టర్ రఫీ అజ్మల్, గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యూరో విభాగంలో రక్తం గడ్డ కట్టడం, పక్షవాతం లాంటి జబ్బులకు న్యూరోలో, కిడ్నీ లో రాళ్లు ఇన్ఫెక్షన్ మూత్ర సంబంధిత వ్యాధులు ఆరోగ్యశ్రీ లో వర్తిస్తాయన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీలో ఈ విభాగాలు రావడం ఈ ప్రాంత పేద మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో జనరల్ సర్జన్ డాక్టర్ బాలరాజు, చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ రాహుల్ పడాల, రేడియాలజిస్ట్ డాక్టర్ హాఫీజ్, ఆరోగ్య మిత్ర కుమార్,9 వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం వైనతేయ ఇష్టి, గరుడ పటాధివాసము ధ్వజారోహణం, గరుడ వాహన సేవ ఘనంగా నిర్వహించారు. సంతానం కావాల్సిన వైనాతేయ ఇష్టిలో జంటలు పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గటలకు నిషా చుర్ణోత్సవం పసుపు కొట్టుట ఉందని తెలిపారు. అలాగే మహిళా భక్త బృందం ఇరుకుల్ల రాజమణి, కొత్త మాధవి, తోట రేవతి, పబ్బ నర్మద, జెజుగం వనిత, పాలరప శిరీష భక్తులు పాల్గొన్నారు. సాయత్రం అమ్మవారికి, స్వామివారికి ఎదుర్కోల్ల మహోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఠయ్యాల రాఘవాచారి ఆలయ అర్చకులు ఆరుట్ల గోపాలచారి, ప్రదీపాచార్యులు బృందం అంగరంగ వైభవంగా జరిపించారు. అలాగే అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం సుదర్శన నరసింహ ఇష్టి సాయంత్రం స్వామివారి తిరు కళ్యాణోత్సవం జరుగునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బెజుగం రజినీకాంత్, కొత్త వెంకటకృష్ణ, కాసుల సురేష్ బాబు, బొచ్చు భాగ్యలక్ష్మి, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, మహిళా భక్త బృందం, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయని మండల విద్యాశాఖాధికారి రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఫాదర్ కొలంబో పాఠశాల పరీక్షా కేంద్రంలో మొత్తం 280 మంది విద్యార్థులకు గాను 278 మంది హాజరుకాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే జడ్పిహెచ్ఎస్ పాఠశాల కేంద్రంలో 207 మంది విద్యార్థులకు గాను 205 మంది హాజరై ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయని ఎంఈఓ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మాస్ కాపీయింగ్ జరగకుండా నెక్కొండ ఎస్ఐ మహేందర్ తన సిబ్బందితో కలిసి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలని కొలన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జక్కుల సారంగం స్వర్ణలత దంపతుల కుమార్తె రాగనందిని రాకేష్‌ల వివాహ వేడుకలలో శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ నాయకులు టిఎం కృష్ణమాచార్యులు, ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మునావత్ రవి, గజ్జి వెంకన్న, కొలన్‌పల్లి గ్రామ ఉప సర్పంచ్ శ్రీధర్, పీరని ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ బిసి కాలనీ అభివృద్ధికి చర్యలు

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ పట్టణంలోని బిసి కాలనీ అభివృద్ధికి చర్యలు వేగవంతం చేస్తున్నట్లు నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ తెలిపారు. కాలనీలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో సిసి రోడ్డు ఏర్పాటు చేసే అవకాశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని పరిస్థితులను స్థానికులతో కలిసి పరిశీలిస్తూ, రోడ్డు నిర్మాణం ద్వారా ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు తొలగిపోతాయని సర్పంచ్ పేర్కొన్నారు. అభివృద్ధి పనులు దశల వారీగా చేపట్టి కాలనీకి అవసరమైన మౌళిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాస్ల రాజేష్, పసునూరి ప్రభాకర్, రేకుల రాజేందర్, మహమ్మద్ పాషా, తదితరులు పాల్గొన్నారు. కాలనీ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ చేపడుతున్న చర్యలను వారు అభినందించారు. స్థానికులు కూడా సిసి రోడ్డు ఏర్పాటు చేస్తే రవాణా సౌకర్యాలు మెరుగుపడి, కాలనీలో ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అదుపు తప్పి ఫల్టీ కోట్టిన బైక్ ఒకరి మృతి..

**ప్రజాపక్షం/పాపన్నపేట:** బైక్ అదుపు తప్పి క్రింద పడటంతో ఓ యువకుడు మృతి చెందగా, మరొకరికి గాయాలైన సంఘటన నార్సింగి శివారులోని దారిదేవుని గుడి వద్ద శనివారం జరిగింది. బాధిత వర్గాల కథనం ప్రకారం మండల పరిధిలోని యూసుఫ్పటకు చెందిన తుడుం నాని(21), అర్కెల లడ్డు కలసి ద్విచక్ర వాహనంపై నార్సింగి వెళ్ళారు. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా, దారి దేవుని గుడి వద్ద, బైక్ అదువు తప్పి, క్రింద వడటంతో ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే నాని మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ విషయమై ఎస్సై శ్రీనివాస్ గౌడ్ను వివరణ కోరగా, తమకు ఇంకా ఫిర్యాదు అందలేదని తెలిపారు. కాగా మృతుడు నాని అవివాహితుడని తెలిసింది.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**ప్రజాపక్షం/రేగోడు:** మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలో ని ప్రారంభమైన పదివ తరగతి పరీక్షలు మండల విద్యాధికారి గురునాథ్ అన్నారు లో మొత్తం 194 విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని అన్నారు పరీక్ష కేంద్రాల వద్ద నీరు అన్ని సదుపాయాలు కలిగి ఉన్నాయని మండల విద్యాధికారి గురునాథ్ అన్నారు

## ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అందోల్ నియోజకవర్గ కేంద్రంలోని జోగిపేట శ్రీరామ్ గార్డెన్‌లో తెలంగాణ ప్రభుత్వ ఆద్వర్యంలో రంజాన్ పండుగ సందర్బంగా ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిఫల్ చైర్మన్ కిష్టారెడ్డి, డిఆర్వో పాండు, రాష్ట మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు , జిల్లా వైద్యాధికారి డా. వసంత్‌కుమార్, డిఎస్‌పి సత్తయ్య గౌడ్, రెవెన్యూ అధికారులు ,మున్సిపల్ కమీషనర్‌లు పాల్గొన్నారు.



## అమరవాది లక్ష్మీనారాయణకు సంపూర్ణ మద్దతు



**ప్రజాపక్షం/గజ్వేల్:**ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా పోటీ చేస్తున్న అమరవాది లక్ష్మీనారాయణకు గజ్వేల్ ప్రాంత ఆర్య వైశ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మానించారు. శనివారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర నేతలు గంప శ్రీనివాస్ గుప్త, అయిత రత్నాకర్ గుప్త, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తనుకు ఆంజనేయులు గుప్త, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ గుప్త మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 17వ తారీఖున జరిగే ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో అధ్యక్షులుగా బరిలో నిలిచిన అమరవాది లక్ష్మీనారాయణకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యంగా ఆయన నేతృత్వంలోనే ఆర్యవైశ్యులకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. ఆర్యవైశ్యుల ఐక్యతను చాటడానికి, సమాజ అభివృద్ధి కోసం లక్ష్మీనారాయణ గెలుపు ఎంతో అవసరమని చెప్పారు. ఉప్పల్ బాగాయత్ లో ఆర్యవైశ్యులకు కేటాయించిన స్థలం కోసం ఆయన చేసిన కృషి మరువ లేనిదని, తిరుపతితో పాటు వివిధ ప్రాంతాల్లో ఆర్యవైశ్య భవనాలు నిర్మించి పేద ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తూ సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న అమరవాది లక్ష్మీనారాయణకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహాసభ నాయకులు లింగమూర్తి, మంకాల నవీన్ కుమార్, అయిత పురుషోత్తం, పుల్లూరి శివకుమార్, గంప కృష్ణమూర్తి, పోకల రాజేశం, బుద్ధ సత్యం, జూలురి రంగయ్య, జగ్గయ్యగారి శేఖర్, గంగిశెట్టి వెంకటేశం, హరి కిరణ్, వంగపల్లి శ్రీనివాస్, గంప కృష్ణ, సదానందం, తేరాల మారుతి, పాండురంగం, రాజేశం, శివ పాల్గొన్నారు.

## ఎల్‌పిజీ గ్యాస్ సరఫరాకు మానిటరింగ్ కమిటీ

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలో ఎల్‌పిజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యలు తలెత్తకుండా వినియోగదారులకు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం కోసం జిల్లా స్థాయి ఎనర్జీసప్లై మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి సూచన మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని, ఈ కమిటీలో ఎస్పీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రాంతీయ మేనేజర్లు, ఆర్‌టీఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా వ్యవసాయ శాఖాధికరి, జిల్లా విద్యాశాఖ, బీసి,ఎస్సీ, ఎస్టీ, మహిళా శిశు సంక్షేమ, సంక్షేమ అధికారులు, ఎల్‌పీజి డిస్ట్రిబ్యూటర్లు సభ్యులుగా ఉంటారు. జిల్లా డిఎస్ఓ కన్వీనర్‌గా ఉంటారని కలెక్టర్ చేప్పారు. జిల్లా లో సిలిండర్ ల సరఫరా, గోధాంలలో నిల్వల స్థితిని రోజు వారిగా పారిశీలించడం, పంపిణి కేంద్రాల వద్ద భద్రత చర్యలను కమిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు. సిలిండర్లను నిల్వ చేసిన, బ్లాక్ మార్కెట్‌కు తరలించిన గృహ సిలిండర్లను, వాణిజ్య అవసరలకు ఉపయోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో వినియోగదారులకు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా కమిటీ తరచేగా సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటాందని తెలిపారు.

## అసెంబ్లీలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమస్యలపై చర్చించాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్:**త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని శనివారం నర్సాపూర్ లో ఎమ్మెల్యే సునీత రెడ్డికి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ లకు నెలకు 18 వేల వేతనం పెంచాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలనీ, ఎన్ఇపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ, 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలనీ, ఫ్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలనీ అన్నారు. మార్చి 16 నుంచి ఒక పూట బడిని నిర్ణయించాలనీ, టీచర్స్, హెల్పర్స్ ఇద్దరికి ఒకేసారి మే నెలంతా సెలవులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ గత 50 సం ల నుంచి పేద ప్రజలకు సేవలందిస్తున్నారు. వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే అత్యధికులు ఉన్నారని, నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదురకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీల టీచర్స్, హెల్పర్లకు రూ.18,000/ల వేతనం పెంచుతామని, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా, అనేక హామీలు ఇచ్చిన, నేటికి వేతనాలు పెంచలేదాన్నారు. 24 రోజుల సమ్మె వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మిని టీచర్స్ ఎరియర్స్, పిఆర్సి ఎరియర్స్ తదితర డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉండటం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఖాళీ పోస్టుల భర్తీ తదితర సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు పెంచాలని కోరారు. పై అంశాలతో పాటు ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎస్ఈపి2020 చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేయాలని, రాష్ట్రంలో తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలని, ఫ్రీ ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్ఫర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.

## కామ్రేడ్ రాజయ్య మృతి



**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ ఆర్‌అండ్ఆర్ నిర్వాసిత కాలనీ వేముల ఘాట్ కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు సుతారి రాజయ్య మృతి కార్మిక వర్గానికి తీరని లోటని ఏఐటియుసి జిల్లా భవన నిర్మాణ సంఘం ప్రదన కార్యదర్శి శివలింగ కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ 5 వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ఎఐటియుసి కార్మిక సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేముల ఘాట్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జంగిటి మల్లేశం, కార్యదర్శి బాబు, సహాయ కార్యదర్శి దాతర్పల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:**నీలం మధు జన్మదిన వేడుకలు కౌడిపల్లి బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం అలాగే యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి లో రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మండల అధ్యక్షులు మాటూరి శాఖయ్య గ్రామ అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ నీలం మధు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడని ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మాటూరి శాఖయ్య, ఎన్ఎంఆర్ నీలం మధు యువసేన మండల అధ్యక్షులు పాము శేఖర్, సదాశివపల్లి సర్పంచ్ వీరయ్య, ముదిరాజ్ సంఘం కౌడిపల్లి గ్రామ అధ్యక్షులు మల్లేశం, నాయకులు హనుమనుల రాములు, పాండు, యూత్ కాంగ్రెస్ నాయకులు దొంతుల దుర్గయ్య, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ దొంతుల రాజు మన్నే నర్సింలు, దొంతుల పోచయ్య కౌడిపల్లి వార్డు సభ్యులు గౌడి చెర్ల ప్రశాంత్, వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘం సభ్యులు హాజరయ్యారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కౌన్సిలర్ గజవాడ నాగరాజు



**ప్రజాపక్షం/రామాయంపేట:** పరిసరాల పరిశుభ్రత అందరు తమ భాధ్యతగా వ్యవహరించాలని రామాయంపేట మున్సిపాలిటి కౌన్సిలర్ గజవాడ నాగరాజు అన్నారు. ప్రజాపాలన ప్రగతి నివేదికలో బాగంగా 9వ రోజు పట్టణంలోని 8వ,10వ వార్డుల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈసందర్భంగా కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో కలసి వార్డుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిదిలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాల బారిన పడకుండా ఉంటుందన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దెల మాదవి రమేష్, శంకర్‌గౌడ్, రవినాయక్, దేవుని రంజిత్, పుట్టి సందీప్, చౌదరి చరితతో పాటు కాంగ్రేస్ పార్టీ నాయకులు ఎనిశెట్టి అశోక్‌గుప్తా, మున్సిపల్ మేనేజర్ రఘువరన్‌తో పాటు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

